

పత్రికా స్వేచ్ఛపై దాడిని నిరసిస్తూ ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన (వార్త 2లో)


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 06 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9


# సకల జనుల సంక్షేమమే ధ్యేయం



## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## మైనార్టీ బంధు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

**ఖమ్మం, అక్టోబర్ 5(మనం బ్యూరో) :** సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం వీడిఓస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న మైనార్టీ బందు-120 పథకం ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (టిఎస్ఎంఎఫ్సి) అధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు జీవనోపాధి పొందడానికి ప్రవేశపెట్టిన నిరుద్యోగ యువతకు అందిస్తున్న డ్రైవర్ కం ఓనర్ పథకం ద్వారా మంజూరైన రెండు కార్లను మంత్రి లబ్ధిదారులకు అందించారు. మైనర్టీ సంక్షేమ శాఖ ద్వారా ఖమ్మం కు మంజూరైన 400 కుట్టు మిషన్లను మంత్రి మహిళలకు పంపిణి చేశారు. ఈ సందర్భం గా మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దార్శనిక పాలన, తెలంగాణలో హిందూ, ముస్లిం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్ను కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందన్నారు. మైనారిటీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి క్యాబ్స్ వాహనాలు, వంద శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న మైనారిటీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో యువతకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రభుత్వం వాహనాలను అందజేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని భావించి మైనార్టీ శాఖ అధ్వర్యంలో 200 మంజూరు చేయగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్ళి ఖమ్మంలో ప్రత్యేకంగా 400 కుట్టు మిషన్ లను మంజూరు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు పంపిణి చేస్తున్నామని వివరించారు. ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, కుట్టు మిషన్ ల ద్వారా చిన్న మొత్తంలో సంపాదన వచ్చినా ఇంట్లో పిల్లలకు ఫీజులు, కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేస్తూ వారు ఆర్థికంగా బలోపేతం చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అందజేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకోవడానికి అండగా నిలబడిరదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆదుకుంటున్నా రాష్ట్ర తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సెక్యులర్ వైఖరి, తెలంగాణలో మత సామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్రమూ తెలంగాణ స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయలేదని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జెడ్పీటీసీ ప్రియాంక, కార్పొరేటర్ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, పాకాలపాటి విజయనిర్మల, ఆలియ, మక్బూల్, చిరుమామిళ్ళ లక్ష్మి, దాదే అమృతమ్మ, పగడాల శ్రీవిద్య, వలరాజ్, పాలేపు విజయ, అశ్రిఫ్, ఖమర్, తాజుద్దీన్, నాగులమీరా, షేక్ షకీన, ఇస్సాక్, తౌసిఫ్(బాబీ), షంశుద్దిన్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా కానుకగా

# రూ.711.18 కోట్ల లాభాల బోనస్

- సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్ శ్రీధర్
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశంతో నిధుల విడుదల
- ఈ నెల 16 న ఉద్యోగుల బాంక్ ఖాతాల్లో జమ
- సగటున ఒక్కో కార్మికునికి 1.53 లక్షల బోనస్
- సింగరేణి చరిత్రలో అత్యధికంగా 32 శాతం లాభాల వాటా అత్యధిక చెల్లింపులు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు 05 (మనంప్రతినిధి):** సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16 వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన విదంగా గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయల లో 32 శాతం లాభాల బోనసును దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ. ఒక లక్ష 53 వేల రూపాయల వరకు లాభాల బోనస్ అందనుందని ఆయన తెలిపారు .సింగరేణి సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ శాతాన్ని లాభాల వాటా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్ర శేఖరరావుకు సింగరేణి ఉద్యోగుల తరపున ఛైర్మన్ తన కృతజ్ఞతలు తెలిపారు. బోనస్ చెల్లింపుపై డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్. బలరామ్ గురువారం సర్క్యులర్ ను జారీ చేసిన వివరాలిలా ఉన్నాయి.తెలంగాణా ఆవిర్భావ అనంతరం పెరుగుతున్న 7లో...



# ప్రభుత్వ విప్ రేగా కాంతారావు విస్తృత పర్యటన..

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

ప్రజల ఆశీర్వాదమే కొండంత అండ

ప్రజాసేవలో అలసట ఉండదని వెల్లడి

2 లో

# పత్రికా స్వేచ్ఛపై 'మోడీ' దాడి

**– తొమ్మిదేళ్లుగా భావ ప్రకటనా స్వేచ్ఛ హరింపు – ప్రశ్నించే గొంతుకలపై బీజేపి పంజా**

**– దాడులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నిరసన**

**ఖమ్మం, అక్టోబర్ 5 (మనం బ్యూరో) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై దాడి చేస్తోందని, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసిందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. దేశానికి వ్యతిరేకంగా చైనా నుంచి నిధులు పొందుతోందన్న ఆరోపణ మోపి ఆన్ లైన్ పోర్టల్ న్యూస్ క్లిక్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగిందన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ పక్షాలు, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరసనలో భాగంగా నున్నా మాట్లాడారు. న్యూస్ క్లిక్ మీడియా సంస్థపై దాడి చేయడమే కాకుండా అందులో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు, ఉద్యోగుల నివాసాలపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపారన్నారు. సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నివాసంపైనా దాడి చేయడాన్ని ఖండించారు. పాత్రికేయులను నిర్బంధించి వారి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిజాన్ని నిర్భయంగా చెప్పే మీడియా గొంతును ఉద్దేశపూర్వకంగా నొక్కుతోందన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్లో ప్రస్తుతం పని చేస్తున్న, గతంలో పనిచేసిన పాత్రికేయులు విలేకరులు ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిపారని అన్నారు. న్యూస్ క్లిక్ కంట్రిబ్యూటర్ అనురాధ రామన్ సత్యా తివారీ అదితి నిగమ్ సుమేదా పాల్ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. న్యూస్ క్లిక్ సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థతో పాటు పలువురు ఆ సంస్థ ఉద్యోగుల ఇళ్లపై దాడులు నిర్వహించినట్లు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ తెలిపారు. ఈ దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండిరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ 9 ఏళ్ల పాలనలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని ప్రత్యామ్నాయ పౌర సమూహం సభ్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తే సహించేది లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాల నేతలు కె.రాంనారాయణ చిర్రా రవి కె. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య శక్తుల మద్దతు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని డీసీసీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి వీవీ రావు సీపీఐ (ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్ బండి రమేష్ వై. విక్రమ్ కల్యాణం వెంకటేశ్వరరావు మాదినేని రమేష్ ఎం. సుబ్బారావు ఎస్ నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్ నాగుల్ మీరా శ్రీనివాస్ రమ్య సీపీఐ నేతలు సలాం పోటు కళావతి సీసీఏ సభ్యులు కాకి భాస్కర్ దేవిరెడ్డి విజయ్ డాక్టర్ చీకటి భారవి రవిమారుత్ జర్నలిస్టు సంఘాల నేతలు ఎన్. వెంకట్రావు ఎం. పాపారావు ఆంధ్రజ్యోతి వెంకట్రావ్ కె.సైదులు ఖదీర్ సాగర్ కూరాకుల గోపి ఉషోదయం శ్రీనివాస్ ఆవుల శ్రీనివాస్ కోటేశ్వరరావు కె.రాంబాబు శ్రీధర్ అంజయ్య శివారెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# యశోదా ఆసుపత్రిలో అరుదైన వైద్యం

**వృద్ధుడి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం**

**ఖమ్మం, అక్టోబర్ 5(మనం న్యూస్):** ఖమ్మం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన బాధవత్ వెంకట్రావు అంతకంతకూ పెరుగుతున్న ఛాతీ నొప్పి , హైపర్ టెన్షన్ , ఆర్గాన్ మాల్ ఫెర్ఫ్యూజన్ తో ఆసుపత్రికి తీసుకొచ్చారని, ఆయనకు అరుదైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడమని హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ సీనియర్ వాస్కులర్ కన్సల్టెంట్ , ఎండో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుప్ర తికి వచ్చిన వెంటనే యశోదా హాస్పిటల్ వైద్యుల బృందం సహకారంతో కావలసిన పరీక్షలు నిర్వహించి టైప్ బి బృహద్ధమని విచ్ఛేదనంగా గుర్తించి రోగి కాస్త కుదుట పడిన తర్వాత ఎండో వాస్క్యులర్ ఆర్టిక్ స్టెంటింగ్ చేశారని తెలిపారు. ఆపరేషన్ తర్వాత రోగి బాగా కోలుకున్నాడని, రక్తపోటు సాధారణ స్థితికి వచ్చేసిందని, గుండె పనితీరు మెరుగుపడిందని, మూడు రోజుల తర్వాత ఆసుపత్రినుండి డిశ్చార్జ్ చేశామని తెలిపారు. బృహద్ధమని విచ్ఛేదనం వల్ల వచ్చే ఛాతీనొప్పి వీపు భాగానికి కూడా విస్తరిస్తుందని , రోగి ప్రాణాలు కాపాడాలంటే వీలైనంత త్వరగా దాన్ని గుర్తించడం , సరైన వైద్యం చెయ్యడం చాలా అవసరని బృహద్ధమనిలో ఎంట్రీ టియర్ స్థానాన్ని బట్టి విచ్ఛేదనం టైప్ ఏ , టైప్ బి అని రెండు రకాలు ఉంటాయని తెలిపారు. టైప్ ఏ కి సాధారణంగా కార్డియాక్ సర్జన్స్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తారని, టైప్ బి కి సర్వసాధారణంగా విస్తృత స్థాయి ఐసీయూ పర్యవేక్షణ చాలా అవసరమని తెలిపారు. కొంతమంది రోగులకు ఎండో వాస్కులర్ ఇంటర్ వెన్షన్ అవసరమవుతుందని అన్నారు. ఖమ్మం వైరా రోడ్డులో పాత బస్టాండు దగ్గరున్న యశోదా హాస్పిటల్ మెడికల్ సెంటర్ లో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని , మరిన్ని వివరాలకు ఖమ్మం వాసులు 7075172575 నెంబరును సంప్రదించవచ్చని యశోదా ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ విప్ రేగా కాంతారావు విస్తృత పర్యటన..

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...**

**ప్రజల ఆశీర్వాదమే కొండంత అండః ప్రజాసేవలో అలసట ఉండదని వెల్లడి**

**కరకగూడెం, అక్టోబర్ 5(మనం న్యూస్):** కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం, ముత్తాపురం, లక్ష్మీపురం, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి కొమరం వారి గుంపు వరకు సుమారు 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రత్యేక మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. అల్లేరుగూడెం నుండి బార్లగూడెం వరకు సుమారు 2 కోట్ల 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు రోడ్డు భట్టుపల్లి వయా వడ్డేరు గుంపు నుండి బురుదారం రోడ్డు వరకు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే తనకు కొండంతా అండ అని ఆయన అన్నారు. ప్రజల కష్టసుఖాలలో నిత్యం తోడుంటానని, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముందుంటానని అన్నారు, . ప్రజలంతా మమేకమై అభివృద్ధిలో భాగ్య స్వాములవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శంకర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ సైదులు రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రేగ సత్యనారాయణ, ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు యువజన నాయకులు ప్రజలు కార్యదర్శులు పాల్గొన్నారు.



# కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కు అంతర్జాతీయ ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ లభ్యం

**– డాక్టర్ కావ్యచంద్ యలమూడి**

**ఖమ్మం, అక్టోబర్ 5(మనం న్యూస్) :** కావ్య హాస్పిటల్స్ ఖమ్మం అత్యాధునిక వైద్యం,నాణ్యత కల వైద్యం ఎండోక్రినాలజీ, జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, క్రిటికల్ కేర్ రంగాల లో అందిస్తునందుకు కాను ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ ఎస్ వో 9001:2015 సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు ఐ.ఎస్.వో సర్టిఫికేట్ ను కావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి, చైర్మన్ రవీందర్ యలమూడి కు గురువారం అందజేశారు. కావ్య హాస్పిటల్స్ ఖమ్మం ఉభయ ఖమ్మం జిల్లాలు లో మొదటి ఎండోక్రినాలజిస్ట్, ఫస్ట్ లేడీ ఫిజిషియన్ హాస్పిటల్,మొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవ లు ఉన్నా హాస్పిటల్ కావటం విశేషం. మొదలపెట్టిన ఒక సంవత్సరం లో నే కావ్య హాస్పిటల్స్ కు అంతర్జాతీయ ప్రమాణం గల ఐఖి 9001:2015 సర్టిఫికేట్ పొందడం చాలా గొప్ప విషయం.కార్యక్రమం లో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంది పాల్గోన్నారు.






# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

**ఖమ్మం, అక్టోబర్ 5(మనం న్యూస్) :** సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందరినీ చైతన్య పరచడం కోసం ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ వారి అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. పద్మావతి అధ్యక్షతన మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డిఎస్పీ శంకరయ్య హాజరై సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ ఆన్‌లైన్ నేరాల సంఖ్య పెరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే సంక్షిప్త సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకూడదని, ఎటువంటి లింక్ ని క్లిక్ చేయకూడదని , బ్యాంకు అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ కి స్పందించకూడదని, ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని, లాటరీలు గెలుచుకున్నారు మొదలైన బహుమతుల వంటి సందేశాలకు కూడా స్పందించకూడదని తెలిపారు. సైబర్ నేరం జరిగితే వెంటనే గాని, 24 గంటల లోపు గాని జాతీయ సైబర్ హెల్ప్ నంబర్ 1930 కి ఫోన్ చేసే విధానం గురించి, ప్రభుత్వ వెబ్ సైట్ లో కంప్లయింట్ చేసే విధానం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు తాము గ్రహించిన విషయాలను సహ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి తెలియజేయవలసిన బాధ్యత కూడా ఉందని అన్నారు. సీ ఐ నరసింహారావు, ఎస్ ఐ రంజిత్ కుమార్ విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసి వారికి హ్యాండ్ బుక్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేటర్ సంతోష్, మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డా. ఎన్ విద్యా ప్రవీణ, ఇందిర డా. మార్జియానా , డా.కె . పద్మారాణి, పద్మావతి , డా. చరిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



ఖమ్మం | www.manamnews.com | epaper.manamnews.com | శుక్రవారం | ఖమ్మం | 6 | 10 | 2023 | Follow : @Manamnews | మనం 3

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు టౌన్, అక్టోబర్ 5(మనం న్యూస్):** కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలోని ఎన్ ఎస్ పి నందు 50 లక్షల వ్యయంతో ఐ.సి.డి.యఎస్ ప్రాజెక్ట్ భవనానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లుకు ఆశ వర్కర్లు కు ఎప్పుడూ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. కేసిఆర్ ప్రభుత్వామని కేంద్రప్రభుత్వం సహకరించకపోయిన దేశంలో ఎక్కడా లేనివిధంగా అంగన్వాడి టీచర్లకు ఎక్కువ వేతనం ఇచ్చేదే తెలంగాణ ప్రభుత్వంమని, అంగనవాడి కేంద్రాలను బలోపేతం చేసేది కూడ కేసీఆర్ ప్రభుత్వమేనని తెలియజేసినారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుమ,సిడిపిఓ కృష్ణకుమారి సర్పంచ్ లక్కినేని నీరజ రఘు, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు నాయకులు అధికారులు పాల్గొన్నారు.అనంతరంకల్లూరులోని రామానగరంలో 25 లక్షల నిధులతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన, గోపాల కుంట ఏరియాలో సుమారు 40 లక్షల రూపాయలతో ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంటు రహదారులను ప్రారంబించారు, సిఎస్ఆర్, డిఎంఆర్ టీ నిధులు 29 లక్షలతో సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం ఏరియాలో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదాలను ప్రారంభించిన అనంతరంకల్లూరు మేజర్ పంచాయతీ పరిధిలో లో ఒక కోటి 20 లక్షల నిధులతో నిర్మించిన సొసైటీ భవనం, గోదామును సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రారంభించారు.అనంతరం క్రికెట్ కిట్లు, శాది ముభరక్ చెక్కులు,డబుల్ బెడ్రూం ఇళ్ళ పత్రాలు,లబ్ధి దారులకు అందజేశారు.కల్లూరు లో 84 లక్షలతో రామానగరంలో అంతర్గత రోడ్లు,69 లక్షల రూపాయలతో ఎస్ డి ఎఫ్నిధులతో ప్రారంభించి,శాంతినగర్లో 40 లక్షలతో సైడ్ వాల్స్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో రవికుమార్, కల్లూరు లోని ముస్లిం సోదరులకు 75 లక్షల నిధులతో నూతనంగా నిర్మించినున్న షాది ఖానా భవనము కు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. అనతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో



ముస్లిం పెద్దలు శాలువలతో సన్మానించి ఎమ్మెల్యే సండ్ర ని అలింగనం చేసుకున్నారు.చంద్రుపట్ల లో విశాల సహకార పరపతి సంఘం గోదాం ప్రారంభోత్సవం మరియుకమ్యునీటి హాలు,సీసీ రోడ్లు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల ప్రసాద్,సాంబశివ రెడ్డి లు పాల్గొన్నారు.పుల్లయ్య బంజర్ నందు నూతనంగా బ్రిడ్జి ,సీసీ రోడ్లు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దబోయిన మల్లేశ్వర రావు,పెద్దబోయిన నారాయణ రావు లు,పాలెపు రామారావు, పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

### ..బతుకమ్మ చీరల పంపిణీ చేసిన కందాళ



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 5 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు కందాల ఉపేందర్ రెడ్డి. పండు ముసలి వాళ్ళతో మొదలుకొని పాలు తాగే చిన్నపిల్లల వరకు ఎవ్వరిని అడిగినా పాలేరు నియోజక వర్గానికి ఇప్పుడు మన ఎమ్మెల్యే ఎవరంటే టక్కున గుర్తొచ్చే పేరు, నిద్రలో లేపి అడిగినా మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పేరు చెపుతారు. అంతలా జనాల ప్రేమ అభిమానాలు పొందిన ఏకైక వ్యక్తి ఎమ్మెల్యేగా చరిత్రలో మిగిలిపోవడం ఖాయం అనే చెప్పాలి. నిత్యం ప్రజల్లో మేలిగే ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ కా బాస్ కెసిఆర్ మనసు కూడా గెలుచుకొని బీఫామ్ తెచ్చుకున్నారు. కెసిఆర్ దగ్గరే పాస్ మార్కులు కొట్టేశారంటే ప్రజల్లో ఆయనకున్న క్రేజీ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేలేదు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తూ తన కుటుంబాన్ని సైతం ప్రజల్లో తిప్పుతూ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాన్ని స్వయంగా గడప గడపకు తిరుగుతూ స్వయంగా ప్రజలకు అందిస్తున్నారు. అంతేకాకుండా తన కందాల ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. విద్యార్థులకు సొంత నిధుల తోటి విద్యార్థులకు కావాల్సిన ఆర్థిక సహాయాలాన్ని అందిస్తున్నారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఉపేందర్ రెడ్డి, క్షణం తీరిక లేకుండా ఒక్క రోజే 15 గ్రామాలలో పర్యటించి ఆ గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన పనులు చేసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తన సొంత నిధులతో అంబేద్కర్ విగ్రహాలకు విరాళాలు అందించారంటే ఇంతకన్నా ప్రజలకు కావలసిన నాయకుడు ఎవరైనా ఉంటారా అని పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో కూడా మరోసారి ప్రజలు దీవెనలు ఉపేందర్ రెడ్డికే ఉంటాయని తిరుమలాయపాలెం మండల నాయకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగిలాల్, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, సర్పంచులు, బండ్ల విజయ సురేష్, కొండపాల వెంకటేశ్వర్లు, మట్ట కర్ణ శ్రీ, కృష్ణారావు, ధరావ శ్రీనివాసరావు, ఎంపీటీసీ.ధరావత్ శంకర్, ఆలస్యం నాగేశ్వరావు, వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి, దేవారం దేవేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పండుగ బతుకమ్మ

### – సర్పంచ్ యంగల దయామణి

**బోనకల్ , అక్టోబర్ 5(మనం న్యూస్):** ఆచారాలు, సాంప్రదాయాలు, పద్ధతులను తెలిపే బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర వారసత్వ పండుగగా భావిస్తామని, ఔషద గుణాలున్న పూలను పేర్చి ఆడుకోవడానికి ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలను మహిళలు ధరించుకొని ఐకమత్యంతో ఉండి ఆట, పాట లతో సమిష్టిగా పండుగ జరుపుకోవాలని సర్పంచ్ యంగల దయామణి అన్నారు. మండలంలోని కలకోట గ్రామపంచాయతీ లో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ లో ఆమె పాల్గొన్నారు. సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను, ఉప సర్పంచ్ చావా హరిత, ఎంపీటీసీ యంగల మార్థమ్మ పంచాయతీ సెక్రటరీ శ్రీమతి బుద్ధుల లక్ష్మి తో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ సుంకర రామారావు, గ్రామ సమైక్య సభ్యులు బరుగుల వెంకవమ్మ,గ్రామదీపికలు పాపమ్మ, నందిని,ఆరోగ్య సిబ్బంది విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.



## గృహలక్ష్మి పథకం అందరికీ అమలు చేయాలి



**బోనకల్, అక్టోబర్ 5(మనం న్యూస్) :** బోనకల్ మండలంలో గృహలక్ష్మి పథకం కేవలం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకి అన్నట్టు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ దళిత బంధువు అని వంద యూనిట్లు వచ్చాయని వాటిని 22 గ్రామాలకు పంచాలని ఆ పంచిన భాగంలో కూడా కొన్ని కొన్ని గ్రామాలలో 10 లక్షలని ఇద్దరు సమకూర్చి కాంగ్రెస్ పార్టీ వారే రాసుకున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం టిఆర్ఎస్ పార్టీ వారు పంచుకున్నారు అంటే ఈ రెండు పార్టీలకి మాత్రమే వర్తిస్తాయా లేక ప్రజలందరికీ వర్తిస్తాయా చెప్పాలన్నారు. గ్రామాలలో గ్రామ సభలు పెట్టి ఇళ్లను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని గ్రామ సభలో తీర్మానం చేయాలన్నారు.

## బాల్య వివాహాలు చట్టపరంగా నేరం

### రూరల్ ఎస్ఐ ఎండి రఫీ




మధిర, అక్టోబర్ 5(మనం న్యూస్): బాల్య వివాహాల నిషేధిత అవగాహన వాల్ పోస్టర్లను రూరల్ ఎస్ఐ ఎండి ఉపాతుల్ రఫీ తన సిబ్బందితో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఆవిష్కరించారు. బాల్యవాహాల నిషేధించడం చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలు లోపు మగ పిల్లలకు వివాహ చేయటం చట్టారీత్యా నేరమని రూరల్ ఎస్సు ఎండీ రఫీ అన్నారు. బాల్య వివాహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారు తెలియజేశారు.

## సెంట్రల్, రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ల ప్రశంసలు అందుకున్న భరత్ విద్యార్థులు




**మధిర, అక్టోబర్ (మనం న్యూస్):** మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్థల విద్యార్థులు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన స్కిట్ (లఘు నాటిక) మండల,నియోజకవర్గ,జిల్లా స్థాయి దాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం విశేషం.ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ వరల్ సెమినార్ హాల్ నందు సెంట్రల్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్,తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ వికాస్ రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మధిర భరత్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా భరత్ విద్యా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ మధిర స్థాయి నుండి నేడు రాష్ట్ర స్థాయికి చేరుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# కాం(గ్రెస్‌లో చేరికలు

.. స్వాగతించిన మల్లు భట్టి వి(క్రమార్క

**మధిర, అక్టోబర్ ( మనం న్యూస్):** మధిర పట్టణంలో మల్లు భట్టి వి(క్రమార్క క్యాంపు కార్యాలయం నందు మధిర పట్టణం రెండో డివిజన్ నుంచి ఎర్రగుంట రమేష్, షేక్ షన్ను, షేక్ బాజీ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాం(గ్రెస్ పార్టీలో చేరాలి. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్షనేత మల్లు భట్టి వి(క్రమార్క వారికి కాం(గ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది కాం(గ్రెస్ (ప్రభుత్వమేనని పేదలని ఆదుకునేది కాం(గ్రెస్ పార్టీ అన్నారు.భట్టి వి(క్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్య(క్రమాలను చూసి కాం(గ్రెస్ పార్టీ లో చేరుతున్నామని రాబోయే ఎన్నికల్లో కాం(గ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసి మల్లు భట్టి వి(క్రమార్క అఖండ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.పార్టీ కండువా కప్పుకున్న వారు.కందుల పవన్ కళ్యాణ్, ఎర్రబతి భరత్ కుమార్, షేక్ లాల్ జాన్ పాషా,కుంచెం రమేష్, మంగళంపేట రాహుల్ రావు, మరపాక ధీరజ్, అంకె సాయి దుర్గ, గారపాటి దర్శన్, అంకి మహేష్, తలుపుల మనోహర్, కంటేపూడి సురేష్, షేక్ బాషా, షేక్ సోహెల్, కుమ్మరుపాక, ఉదయ్ కిరణ్, మేడి షణ్ముఖ, షేక్ కాజా, షేక్ సుభాని, జీ ఉదయ్, మంద ఆనంద్, వారు పార్టీలో చేరినారు.ఈ కార్య(క్రమంలో కాం(గ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర పట్టణ కాం(గ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాం(గ్రెస్



అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, బుల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, షేక్ గౌసుద్దీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఓసీ నిర్వాసితులుగా తమని గుర్తించాలి

**తిలక్ నగర్ భూపేష్ నగర్ నివాసుల ఆందోళన**

**ఇల్లందు, అక్టోబర్ 05 (మనం న్యూస్) :** తిలక్ నగర్ భూపేష్ నగర్ నివాసుల ను ఓసి నిర్వాసితులుగా గుర్తించకపోతే రానున్న ఎన్నికల్లో తాము పాల్గొనబోమని ఎన్నికలను బహిష్కరిస్తామని వారు ఖచ్చితమైన నిర్ణయాన్ని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో జెకె 5 ఉపరితల గని కొనసాగింపులో భాగంగా తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ (గ్రామ పంచాయితీ లోని భూపేష్ నగర్, తిలక్ నగర్, కుమ్మరి బస్తి, శేషగిరి నగర్ లో కొన్ని (ప్రాంతాలనే నిర్వాసిత (ప్రాంతాలుగా గుర్తించారని ఇవే (ప్రాంతాలలోని మిగిలిన నివాసలను తీసుకోవడం లేదని ఈ (గ్రామలోని (ప్రజలతో తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి (స్రవంతి అధ్యక్షతన 21 పిట్ లో (ప్రజలతో కలసి ప(త్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇక్కడ (ప్రాంతం కొన్ని నివాసలను మా(త్రమే ఓసీ నిర్వాస్తులుగా గుర్తించారని మిగతా (ప్రాంతాన్ని విస్మరించారని దీనివల్ల (ప్రజలు రేపు తీ(వ ఇబ్బందులు పడుతున్న పడతారని తక్షణమే సింగరేణి అధికారులు ఈ (ప్రాంతాన్ని కూడా ఓసి నిర్వాసిత (ప్రాంతంగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు ఈ అంశంపై స్థానిక ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ ని కలిసామని అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం తన పని తాను చేసుకుంటూ పోతుందని మాకు న్యాయం చేయకపోతే రానున్న స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తామని వారు తెలిపారు. ఎంత కాలం నుండి ఇక్కడ నివాసముంటున్నామని ఇప్పుడు కొంత (ప్రాంతాన్ని తీసుకొని మిగిలిన (ప్రాంతాన్ని వదిలేయడం సమంజసం కాదని, ఇప్పటికే ఈ (ప్రాంతలలో అండర్ (గ్రౌండ్ మైనింగ్ జరిగిందని, ఈ క్షణమైనా బ్లాస్టింగ్ లో కూలిపోవచ్చని అధికారులు ఈ అంశాలను



పరినగలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ (గ్రామాల (ప్రజలు చాందావత్ రమేష్ బాబు,పోతిరెడ్డి సారంగపాణి, ధనసరిరాజు,శివ,వి.విజయ్,మహేష్,శ్రీను,,సుధాకర్ ,రత్నాకార్,రమేష్,రాజు, రమేష్, వంశీ రఘు,అశోక్, అనిల్,రవి,హుసేన్ బి,రమ్య, భ(ద్రలి, వసంత, లక్ష్మి, కైక, స్థానిక (ప్రజలు తదితరులు పాల్గిన్నారు...

# పిండి(ప్రోలు నుండి ముగ్గురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 5 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి(టీఎస్ఎల్పిఆర్ బి) ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్ష ఫలితాల్లో పిండి(ప్రోలు (గ్రామం నుండి ముగ్గురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండి(ప్రోలు (గ్రామానికి చెందిన పప్పుల రాజశేఖర్,గోకినపల్లి ఊహిక,కట్టోజు మోహన చారి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.కాగా వీరిని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్య(క్ర మంలో ,(గ్రామస్థులు పాల్గొన్నారు.







# అర్హులైన రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలి

**.. సిపిఐ ఎంఎల్ (ప్రజాపందా రాష్ట్ర నాయకురాలు చం(ద్ర అరుణ**
**.. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బు(ర్ర వెంకన్న డిమాండ్**

**ఇల్లందు, అక్టోబర్ 05 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా గురువారం అఖిలభారత (ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ (ప్రజాపంద రాష్ట్ర నాయకురాలు చం(ద్ర అరుణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బు(ర్ర వెంకన్నను, పాల్గొని మాట్లాడుతూ అర్హులైన పేద రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాల ను మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చం(ద్ర అరుణ, అఖిల భారత (ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బు(ర్ర వెంకన్న డిమాండ్ చేశారు. అర్హులైన పేద రైతులను బ్యాంకు అధికారులు గుర్తించి రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుకోకుండా సకాలంలో వ్యవసాయ రైతు రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వందలాది మంది రైతులకు నో డ్యూ ఫాంప్స్ ఇవ్వకుండా రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటూ రైతులను అనేక ఇబ్బందులకు బ్యాంకు అధికారులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పెట్టుబడులకు అవసరమైన సరియైన సమయంలో బ్యాంకు రుణాలు మంజూరు చేయకపోతే రైతులు వేసిన పంటలకు ఎరువులు పురుగు మందులు అదునుకు అందించకపోతే పంటలు నాశనం అయ్యే (ప్రమాదం ఉందని ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసేందుకు రైతు రుణాలను తక్షణమే మంజూరు



చేయాలని వారు అన్నారు. బ్యాంక్ అధికారులు చొరవ తీసుకొని రైతు రుణాల సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్య(క్రమంలో అఖిలభారత (ప్రదర్శన రైతు సంఘం ఇల్లందు మండల నాయకులు కుఃజ సమ్మయ్య,పి వై ఎల్ జిల్లా నాయకులు ఇస్లావత్ కోటేష్, రైతులు ధారావత్ వీరన్న, ధారావత్ హరిలాల్, భానోత్ కమిలి,గుగులోత్ శౌరి, బానోత్ శంకర్ పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలోనే ఇల్లూరు అభివృద్ధి

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు**



**మధిర, అక్టోబర్ 5(మనం న్యూస్):** అధికార బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే ఇల్లూరు (గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు అన్నారు (గ్రామానికి ఎస్ డి ఎఫ్ ద్వారా మంజూరైన పది లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎంపీపీ మెండెం లలిత, సర్పంచ్ కోట రామారావు తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహకారంతో (గ్రామంలో అభివృద్ధి కార్య(క్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్య(క్రమంలో మాజీ సర్పంచ్ జవ్వాది రవి, (ప్రసాద్ దామా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# (ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఏన్కూరు, అక్టోబర్ 5(మనం న్యూస్):** (ప్రజా సంక్షేమానికి (ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బాదావత్ బుజ్జి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్పోరట్స్ స్కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ కార్య(క్రమం జరిగింది. మండలానికి 20 స్పోరట్స్ కిట్లు రాగా 10,770 బతుకమ్మ చీరలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ (గ్రామీణ స్థాయిలో (క్రీడలను (ప్రోత్సహించే లక్ష్యంలో (ప్రభుత్వం (గ్రామాల్లో (క్రీడా (ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని, తెలంగాణ ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను (ప్రభుత్వం ఇస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య(క్రమంలో ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, ఎంపీటీసీలు చీరాల కృష్ణవేణి, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ సిహెచ్.శేషగిరిరావు, ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**ఎర్రుపాలెం, అక్టోబర్ 5 (మనం న్యూస్):** ఎర్రు పాలెం (గ్రామపం చాయతీ వద్ద బనిగండ్లపాడు (ప్రాథమిక ఆరోగ్య కేం(ద్ర వైద్యురాలు



డాక్టర్ సమీర ఆధ్వర్యంలో వైద్యశిబిరం గురువారం ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా జ్వరం,జలుబు,దగ్గు వంటి వివిధవ్యాధులతో బాధపడుతున్న 106 మందిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణిచేయడం జరిగింది.డాక్టర్ సమీర మాట్లాడుతూ (ప్రజలంతా అనారోగ్యానికి గురైనప్పుడు (ప్రయివేటు వైద్యులను ఆ(శయించకుండా బనిగండ్లపాడు (ప్రభుత్వాసుప(త్రికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకొవాలని, వ్యాధినిర్ధారణను బట్టి వారికి ఉచితంగా మందులు పంపిణిచేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల (ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్య(క్రమంలో హెచ్ ఈ ఓ సదాశివరావు,సూపర్ వైజర్లు జె.వెంకటేశ్వరరావు,పద్మావతీ, సె(క్రటరీ నాగేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరెడ్డి, ఏఎన్ఎం స్నేహ పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి క్రీడలు

## ...పాల్గొన్నఇల్లందు ఏరియా జి .యం జాన్ ఆనంద్



**ఇల్లందు, అక్టోబర్ 05 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థ నేతృత్వంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో గురువారం సి.ఇ.ఆర్ క్లబ్, జెకె కాలని నందు గత రెండు రోజులుగా జరిగిన కంపెనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ టోర్నమెంట్స్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఏరియా జి.యం.జాన్ ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొంది క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత కసరత్తులు చేయాలని కోరారు. అదేవిధంగా మిస్టర్ సింగరేణి గా ఎంపిక అయిన రామకృష్ణ, అసిస్టెంట్ చైన్ మెన్, కొత్తగూడెం ఏరియా అభినందించారు. తదుపరి గెలుపొందిన క్రీడాకారులకుబహుమతులుఅందజేశారు. కోల్ ఇండియా లెవెల్ లో జరిగే పోటీలలో సింగరేణి కంపెనీ క్యాతిని చాటాలని కోరారు, సీనియర్ క్రిడాకరులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం మల్లారంమల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, యూనియన్ నాయకులుశంకర్, నజీర్, జగన్నాథం, బాలప్రసాద్, సిరాజ్ అహ్మద్, స్పోర్ట్స్ సూపర్ వైజర్స్ పాస్నేట్, జాన్ వెస్లీ, రమేష్,అశోక్, పార్స శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సుధాకర్, సాయి స్వరూప్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మెండి శ్వేత కు ఘన సన్మానం

## ..మాజీ ఎంపిటిసి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు విజయ్ గాంధీ



**బూర్గంపహాడ్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని పోలవరం గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబమైన మెండి రాంబాబు తిరుపతమ్మ దంపతుల కుమార్తె మెండి శ్వేత నిన్న విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించడం పుట్టిన ఊరికే గర్వకారణం. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు విజయ్ గాంధీ మాట్లాడుతూ చిన్నతనం నుండి తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సంఘం లో మంచి పేరు తెచ్చుకోవాలని ధృడ సంకల్పంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన పేదింటి బిడ్డకు ఘనసన్మానం నిర్వహించినట్లు

# పోరాటాలు ద్వారా నే అంగన్వాడీ సమస్యలు పరిస్కారం

- **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**
- **మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న అంగన్వాడీలు**
- **సమ్మె విరమణ చేస్తూ ఐసీడీస్ పీడీ విజేతకు జాయినింగ్ రిపోర్టు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 5 (మనంప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం లో 24 రోజులు పాటు అంగన్వాడీ లు నిరవధిక సమ్మె కారణంగా ప్రభుత్వం స్పందించి మంత్రి హరీష్ రావు, సత్యవతి రాథోడ్ సమస్యలు పరిష్కారం కోసం హామీ ఇచ్చిన మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జాక్ సమ్మె విరమణ చేస్తూ ఈ రోజు జిల్లా ఐసీడీస్ పీడీ విజేత కు లెటర్ ను అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా నాయకులు రెడ్డి అరుణ, గొనే మణి, అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ సభ లో ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి న రాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి ల పోరాటం తెలంగాణ లో చరిత్ర సృష్టించారు అని 24 రోజులు పాటు ప్రభుత్వం అనేక నిర్బంధాలు పెట్టిన ఉద్యమ స్ఫూర్తితో ఏఐటీయూసీ సీఐటీయూ రాష్టం లో మిలిటెంట్ పోరాటాలు చేస్తే ప్రభుత్వం ఉద్యమ సమయంలో చర్చలు జరపం అన్న వారి తో నే చర్చలు జరిపి డిమాండ్ లు కొంత వరకు సాదించేందుకు పోరాటాలు ప్రధాన కారణం అని అన్నారు. ఉద్యమం లో భాగంగా 48 ఏళ్ళు బట్టి లేని రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ 2 లక్షలు, బీమా 2 లక్షలు, పీఆర్సీ, ఐ ఆర్, మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా, వేసవి సెలవులు, సాధించిన ఘనత ఈ సమ్మె ప్రభావం వల్ల కల్గింది అని అన్నారు, రానున్న రోజుల్లో అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులకు గా పదోన్నతి సాధనే ప్రధాన లక్ష్యంగా ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తోంది అని ఎప్పుడు అన్నారు, ఈ సమ్మె కు సహకారం అందించిన ప్రెస్, మీడియా, రాజకీయ పార్టీలు కు, ప్రజా సంఘాలు కు, ఏఐటీయూసీ నాయకులు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఆనందాన్ని పంచుకొంటూ మిఠాయి లు పంచుకొంటూ ఉద్యమ అనుభవాలను పంచుకున్నారు, ఏఐటీయూసీ నాయకులు కు సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికర్జాన్, కంచర్ల జమలయ్య, గొనే మణి, రెడ్డి అరుణ, బుక్యా లలిత, విజయ, ఇందిరా, సంధ్య, భారతి, సునీత, జయ, సావిత్రి, మాధవి, రూప, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శెట్టి వారి కుటుంబాన్ని పరామర్శించిన వగ్గెల పూజ



**దమ్మపేట, అక్టోబర్ 5(మనం న్యూస్ ):** దమ్మపేట గ్రామంలోని చిన్న శెట్టి వారి కుటుంబాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు వగ్గేల పూజ పరామర్శించారు. గత మూడు రోజుల క్రితం చిన్న శెట్టి రంగయ్య సతీమణి జనశెట్టి సూరమ్మ మృతి చెందడంతో వారి కుమారులు చిన్న శెట్టి యుగంధర్, వారి బ్రదర్స్ కుటుంబాలను గురువారం పరామర్శించి కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. అలాగే కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సి కె నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# పైనంపల్లి లో 2 కోట్ల 30 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## .. శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 5 (మనం న్యూస్) :** తిరుమలాయపాలేం మండలం పైనంపల్లి గ్రామ పరిధి వాంకుడోత్ తండా నుండి మంగ్య తండా వరకు2 కోట్ల 25 లక్షల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇండ్ల స్థలాల పట్టాలను ఆయా లబ్ధిదారులకు అందించారు. హల్ తండా ప్రభుత్వ పాఠశాల్లో 5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే ఆదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంకు విరాళాలు అందించారు.

## బార్ల రఘు కి శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు



**బూర్గంపహడ్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బూర్గంపహడ్ మండల కేంద్రానికి చెందిన రఘు టీఎస్ఎస్పీ లో కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులు కష్టానికి ఫలితం దక్కించుకున్నాడు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాల్లో పుట్టి ఎన్నో ఏళ్లుగా ఒక పూటతిని, రెండో పూట పస్తులు వుండి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు. వారి కష్టాన్ని చూసిన రఘు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి వారి కష్టాలను తీర్చాలని నిర్ణయించుకుని పట్టుదలతో కష్టపడి చదివి టీఎస్ఎస్పీ లో కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాడు. గ్రామస్తులతో తల్లిదండ్రులతో శబాష్ అనిపించుకున్నాడు. ఈ సందర్భంగా ప్రముఖ అడ్వకేట్ భజన సతీష్ కుమార్ ముదిరాజ్ యూత్ లీడర్లు తోకల సతీష్, గుండె వెంకన్న క్రికేట్ క్రీడా కారుడు మందా ప్రసాద్, లక్ష్మి స్వీట్ షాప్ ఓనర్ దిలీప్ బర్ల రఘు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుట్టి నర్సింహారావు ప్రతిభ పై ప్రశంసల వెల్లువ



**బూర్గంపహడ్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రానికి చెందిన పుట్టి నర్సింహారావు మళ్లీ తన ప్రతిభ కనబరిచినాడు.తన చిన్న నాటి నుండి చదువుపై దృష్టి సారించి ప్రభుత్వ కొలువు కోసం ప్రయత్నం చేసి తొలుత మొదటి ప్రయత్నంలోనే 2020 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది మరల 2వ ప్రయత్నంలో 2023 లో వెలువడిన ఫలితాల్లో జైల్ వార్డన్ గా ఉద్యోగం పొంది గ్రామ మండల ప్రజల మన్ననలు పొందుతున్నాడు... ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ ప్రజలు,స్నేహితులు సైతం నర్సింహారావు కి అబినందనలు తెలియజేస్తున్నారు.

## సింగరేణి ఎన్నికలపై స్టే ఇవ్వాలని హై కోర్ట్ ఫుల్ బెంచ్ ను ఆశ్రయించిన యాజమాన్యం

– ఈనెల 11 కు వాయిదా వేసిన హైకోర్టు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 5 (మనంప్రతినిధి):** సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సుప్రీం కోర్ట్ న్యాయవాది అయిన అరవింద్ సూద్ ను పిలిపించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వి సీతారామయ్య పేర్కొన్నారు . అరవింద్ సూద్ ఈరోజు హైకోర్టులో సింగరేణిలో 12 సంఘాలు ఎన్నికలు వాయిదాను కోరాయని, అంతే కాక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికలు వాయిదా వేయాలని, సింగరేణి ప్రాంతం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతం కాబట్టి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్నం దున ప్రస్తుతం ఎన్నికలుజరుపలేమని, అసెంబ్లీ ఎన్నికల తరువాత సింగరేణిలో ఎన్నికలు జరుపుతామని హై కోర్టును కోరారు. తరువాత యూనియన్ తరుపున అడ్వకేట్ విద్యాసాగర్ వాదిస్తూ, అన్నికార్మిక అంఘాలు ఎన్నికల కొరకు ఒప్పుకున్న తరువాతనే ఎన్నికల చీఫ్ లేబర్ కమిషనర్ ప్రస్తుత డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనరైన శ్రీనివాసును ఎన్నికల రిటర్నింగ్ అధి కారిగా నియమించడం జరిగిందని, వారు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారని దాని ప్రకారమే ఎన్నికలు జరుపాలని హై కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత ధర్మాసనం ఈ కేసును ఈనెల 11వ తారీకుకు వాయిదా వేసింది. కావున ఎన్నికల ప్రక్రియ ఆగదు. కావున 6వ తేదీన ఏఐటీయూసీ,



బిఎంఎస్ యూనియన్లు నామినే షన్ వేస్తున్నాయి. 7వ తేదీవరకు నామినేషన్ వేయని సంఘాలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేదు. కావున ఎన్నికల ప్రక్రియపై కొన్నికార్మిక సంఘాలు చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వి సీతారామయ్య విజ్ఞప్తి చేశారు.

## పొలాల్లో మోటార్ ఎత్తుకువెళ్లిన దొంగల ముఠా



**బూర్గంపహడ్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో దొంగల ముఠా నీళ్ల మోటార్లు దొంగిలించడం ఈ మద్య కాలంలో సాధారణంగా మారింది అని చెప్పుకోవాలి ముఖ్యంగా ఇనుము సంబంధిత వస్తువులతో పాటు పలు పొలాల వద్ద మోటార్లను ధ్వంసం చేసి దొంగతనలకి పాల్పడుతున్నారు.ఈ క్రమంలో బూర్గంపహడ్ మండల కేంద్రంలోని పెద్ద వంతెన సమీపంలో రైతులకు సంబంధించిన నీళ్ల మోటర్ నీ ధ్వంసం చేసి ఎత్తుకెళ్లిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.....ఇలాంటి దొంగతనాలకు పాల్పడే వారిని కొద్దిరోజుల క్రితం పలువురు రైతులు చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ దొంగతనాలు చేసే ముఠా ఎవరు అనేది తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**...మండల బూత్, ఎన్నికల కమిటీ నిర్వహణ సమావేశం**
**...ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్. చందా సంతోష్ కుమార్, తుళ్లూరి బ్రహ్మయ్య...**

**కరకగూడెం, అక్టోబర్ 5(మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్అధ్యక్షతన మండలంలోని బూత్ ఎన్నికల కమిటీ నిర్వహణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్.చందా సంతోష్ కుమార్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబి డైరెక్టర్, సీనియర్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ యొక్క కమిటీ లు నిర్వహణ వలన క్షేత్రస్థాయిలో పార్టీకి బలం చేకూరుతుందన్నారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనీయా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ ప్రజల కోసం తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తెలియజేయాలని




సూచించారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోపినపాక నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నితిన్, కరకగూడెం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు పోలబోయిన రుక్మారావు, ప్రధాన కార్యదర్శి చందా నాగేశ్వరరావు, ఎస్ కే రఫీ, కరకగూడెం మండల యువజన అధ్యక్షుడు కునుసోతు సాగర్, మండల ముఖ్య నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, చెన్నూర్ రవీంద్ర, కోరగాట్ల విశ్వనాథం, గొంగళి రవి, భూక్య రాందాస్, దంచనాల రాజేంద్రప్రసాద్, నవీన్, బరపటి వెంకన్న, కొరగట్ల నరేందర్, బిజ్జ స్వామి, రామకృష్ణ, జాడి శ్రీను ఎల్లబోయిన సత్యం, ఉప సర్పంచ్లు కొరం వెంకటేశ్వర్లు, పాయం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, అక్టోబర్ 5(మనం న్యూస్) :** దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగ సందర్భంగా కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరలను, 58 జిఓ కింద 6 పట్టాలను అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ , మండల పార్టీ అధ్యక్షుడు,సర్పంచ్,ఉప సర్పంచ్,వర్డ్ మెంబర్ లు,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష జరిమానా

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 5 (మనం ప్రతినిధి):** పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విదిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (పొక్సో స్పెషల్ జడ్జ్) ఏం శ్యాంశ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2022 జూలై 27 న మైనరు అమ్మాయిని



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బొందల వెంకటరమణ అసభ్యంగా ప్రవర్తించారని, తన తల్లి పిఎస్ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి యస్. ఐ. ఎం.రవికుమార్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా, ఆప్పటి ఇన్స్పెక్టర్ డి. రమేష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో పది మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు అయిందని కోర్టు భావించి సెక్షన్ 8 ఆఫ్ పొక్సో ఆక్ట్ ప్రకారం నాల్గు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పీ వీ.డి.లక్ష్మి, రావి విజయకుమార్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్, పి. ఎస్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ వడ్డే నవీన్ సహకరించారు.

# రైతులకు శుభవార్త

... స్వయం శక్తి మండల సమైక్య ఆధ్వర్యంలో అద్దె
...పద్ధతిలో రైతులకు యంత్రీకరణ పనిముట్లు..
ప్రారంభించినఎంపీపీ రేగా కాళిక ...

**కరకగూడెం, అక్టోబర్ 5 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని స్వయం శక్తి మహిళా మండల సమైక్య (ఐకేపీ) ఆధ్వర్యంలో అద్దె పద్ధతీలో యాంత్రికరణ(సిహెచ్ సి) అనే కార్యక్రమం ను కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది.ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేకమైనటువంటి సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగింది అందులో భాగంగానే గ్రామాల్లోని స్వయం సహాయక సభ్యులు అయినటువంటి మహిళా రైతులు కూడా అభివృద్ధి పథంలో నడవాలని సదుద్దేశంతో కస్టమర్ హైరింగ్ సెంటర్(సి హెచ్ సి)ను మన మండలంలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ యొక్క (సి.హెచ్.సి) సెంటర్లో వ్యవసాయానికి రంగానికి ఉపయోగపడే అన్ని రకాల పనిముట్ల ను అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. వీటిని మండలంలోని రైతులు,సంఘాలలోని మహిళా రైతులకు అతి తక్కువ అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా మహిళా రైతులకు అతి తక్కువ అద్దెకే ఇవ్వడం వలన మహిళా సంఘాల సభ్యుల ఆదాయం పెరిగి అభివృద్ధి పథంలో నడవాలనే ముఖ్య ఉద్యేశం తో ఈ యొక్క కస్టమర్ హై రింగ్ సెంటర్ (సి.హెచ్.సి)ఏర్పాటు చేయడం జరిగినది. కావున ఇలాంటి మంచి అవకాశాన్ని మండలంలోని రైతులు మరియు స్వయం సహాయక సభ్యులైనటువంటి మహిళా రైతులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



కరకగూడెం మండల ఏపీఎం త్రిగుణ గారు,సీసీ లు ముత్యాలరావు ,విజయలక్ష్మి గారు,మండల సమాఖ్య అధ్యక్షురాలు పోలేబోయిన సరస్వతి గారు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య గారు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ మండల నాయకులు, వివోఏ లు మరియు స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ప్రజలది.. ఎవరి సొంత జాగీర్ కాదు

## నేను ఎక్కడున్నా పార్టీ కోసం ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తా

## కాంగ్రెస్ నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, అక్టోబర్ 5(మనం న్యూస్) :** ప్రభుత్వం ప్రజలదని ఎవరి సొంత జాగీర్ కాదని పదవులు ఎప్పుడూ శాశ్వతం కాదని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని సుర్దేపల్లి, మోటాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలాటం నృత్యాలు డప్పు వాయిద్యాలతో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నేను ఎక్కడున్నా ఆ పార్టీ కోసం ప్రజల అభ్యున్నతి కోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. ప్రజల కోరిక మేరకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. ఇండియాను అభివృద్ధి చెందే దేశంగా తీర్చిదిద్దిన ఘనత రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి దక్కిందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపించేందుకు సోనియమ్మ 6 గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకువచ్చారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజల బాధలు తెలియని వ్యక్తులు నేడు రాజకీయాల్లో ఉన్నారన్నారు. పదవులు ఎప్పుడు శాశ్వతం కావని చేసిన అభివృద్ధి సేవ మాత్రమే ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బాధలు తీర్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. గతంలో జిల్లాలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశానని మిగిలిన పనులు పూర్తి చేసే బాధ్యతను పాలేరు, ఖమ్మం జిల్లా ప్రజలు మళ్లీ నాకు ఇచ్చి మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సాదు రమేష్ రెడ్డి, వెన్నపూసల సీతారాములు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, గుడిమళ్ల మధు మోహన్, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు గూడవల్లి రాంబ్రహ్మం, జెర్రిపోతుల అంజని, వంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని డిల్లీలో నినదించిన మహిళలు

## ఐద్వా ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద బిజెపి వ్యతిరేక మహిళల భారీ ప్రదర్శన

**ఖమ్మం, అక్టోబర్ 5 (మనం న్యూస్) :** బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, బిజెపిని గద్దె దించాలని, లేకపోతే మహిళలకు భవిష్యత్తు ఉండదని, దేశం మొత్తం మణిపూర్ లా మారుతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మహిళలకు పిలుపు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2024 ఎన్నికల్లో అమలు చేయాలని, మహిళల హక్కుల రక్షణ, భద్రతకు భరోసా కల్పించాలని, రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు అందించాలని, నిత్యావసరాల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఢల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన బీజేపీ వ్యతిరేక నిరసన ర్యాలీలో ఖమ్మం జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఐద్వా నాయకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో బిజెపి పాలన నుంచి మహిళలను, దేశాన్ని రక్షించుకోవాలని, మహిళా రిజర్వేషన్ పేరుతో బీజేపీ చేస్తున్న కుట్రను అర్థం చేసుకోవాలని, దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని, భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని, దేశంలో మత ఘర్షణలు పెరిగాయని,



హిందుత్వం పేరుతో మతోన్మాదాన్ని బిజెపి రెచ్చగొడుతున్నారని మహిళలు నినదించారు. బిజెపి మతోన్మాద అరాచక పాలనను అంతమొందించేందుకు మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకులు మెరుగు రమణ, షేక్ మేహారున్నీసా బేగం, పయ్యావుల ప్రభావతి, పత్తిపాక నాగసులోచన, గుడిమెట్ల రజిత, బాగం అజిత, పెండ్యాల సుమతి, కత్తుల అమరావతి, షేక్ షైనాబి, జాజిరి జ్యోతి, సైయ్యద్ నూర్జహాన్, గోడేటి రాజేశ్వరీ, బత్తుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పాలేరుకు బస్టాండ్... కాంగ్రెస్‌తోనే సాధ్యం

## – పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి : –నేలకొండపల్లి మండలంలో గడప గడపకూ కాంగ్రెస్

**నేలకొండపల్లి, అక్టోబర్ 5(మనం న్యూస్):** పాలేరుకు బస్టాండ్ కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి గ్రామంలోని ప్రతి గడపకూ తిరుగుతూ హస్తం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి నియోజకవర్గానికి బస్టాండ్ ఏర్పాటు చేయాలని పాలేరు ప్రజలు కోరుతున్నా ఇప్పుడున్న



అధికార బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. వారి కోరికను తీర్చేందుకు రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు... దీవెనలతో అధికారంలోకి రానున్న హస్తం పార్టీతోనే వారి కలనెరవేరుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే బస్టాండ్ ఏర్పాటుకు శంఖుస్థాపన తమ ప్రభుత్వం చేపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, శ్రీనివాస రెడ్డి, చెర్వు స్వర్ణ, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, ఎస్.కె. మదార్ తదితరులు ఉన్నారు.

# భారత్ కు 'వరల్డ్ కప్' తీసుకురావాలి

## టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు

**ఖమ్మం, అక్టోబర్ 5 (మనం బ్యూరో):** స్వదేశీ అభిమానుల మద్దతుతో భారత జట్టు వరల్ కప్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతుండటంతో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ ఆద్వర్యంలో అసోసియేషన్ సభ్యులు భారత్ క్రికెట్ జట్టుకు విజయ సంకేతాన్ని తెలియజేస్తూ గురువారం ఇండియా క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ మాట్లాడుతూ... టీ 20, ఒన్ డే, టెస్ట్ మ్యాచ్ లలో ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న టీం ఇండియా సునాయాసంగా వరల్ కప్ తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, గ్రానైట్ భాస్కర్, హరిబాబు నర్సింహారావు, శ్రీనివాస్, డాక్టర్ నర్సింహారావు, వెంకట్ బాబు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు..

(మొదటి పేజీ తరువాయి)

లాభాల వాటా......దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీలో లేని విధంగా సింగరేణి సంస్థ ప్రతి ఏడాది తనకు వచ్చిన నికర లాభాల్లో కొంత శాతం వాటాను లాభాల బోనసుగా కార్మికులకు పంచడం జరుగుతుందని, కాగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు గతంలో కన్నా ఎక్కువ శాతం లాభాల వాటా బోనసును ప్రకటిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాకపూర్వం 2013 –14లో ఇది 20 శాతం ఉండగా, తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని పెంచుతూ 2014–15 లో 21 శాతం, 2015–16లో 23 శాతం (245.21 కోట్లు) 2016–17లో 25 శాతం (98.85 కోట్లు), 2017–18 లో27 శాతం (327.44 కోట్లు), 2018 19 లో 28 శాతం (493.82 కోట్లు), 2020–21 లో29 శాతం (79.07 కోట్లు), 2021–22లో 30 శాతం (368.11 కోట్లు) ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం అనగా 2022–23 సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు 2222 కోట్ల రూపాయల లో 32 శాతం అనగా రూ.711.18 కోట్ల ను లాభాల బోనసుగా కార్మికులకు చెల్లించాలని ఇటీవలే ఆదేశించారు. అలాగే దసరా పండుగకు ముందే ఇది కార్మికుల చేతికి అందేలా చూడాలని ఇటీవల యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం పూర్తి ఏర్పాట్లను చేసింది.ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ లాభంగత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వహించిన 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు 32 శాతం వాటాగా కేటాయించిన రూ.711.18 కోట్ల రూపాయలను వారు పనిచేస్తున్న గని మరియు శాఖ ఆధారంగా లాభాల బోనస్ ను లెక్కించి చెల్లించనున్నారు. ప్రధానంగా ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ మొత్తంలో లాభాల బోనస్ దక్కనుంది. భూగర్భ గని ఉద్యోగులకు రోజుకు 749.58 రూపాయల చొప్పున వారు పని చేసిన మొత్తం దినాలకు లెక్కగట్టి లాభాల బోనస్ చెల్లిస్తారు.ఓపెన్ కాస్ట్ గనులు , ఇతర సర్ఫేస్ శాఖల్లో పనిచేసే వారికి రూ.627.41 చొప్పున చెల్లిస్తారు. వీరు కాక మిగిలిన విభాగాలు, శాఖల్లో పనిచేసే వారికి రోజుకు రూ.578.69 ల చొప్పున వారు పనిచేసిన దినాలకు లెక్క కట్టి బోనస్ చెల్లిస్తారు. మొత్తం మీద చూస్తే సగటున ఒక్కో కార్మికునికి రూ 1,53,516 వరకు లాభాల బోనస్ పొందే అవకాశం ఉంది.

**తెలంగాణ వచ్చాకనే అత్యధిక టర్నోవర్, లాభాలు ........**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు అందిస్తున్న సహకారం, రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ గత తొమ్మిదేళ్ల కాలంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. సంస్థ ఛైర్మెన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ సమర్థ సారథ్యం, ఉద్యోగుల సమష్టి కృషి ఫలితంగా తెలంగాణ రాకపూర్వంతో పోలిస్తే లాభాల్లో 421 శాతం వృద్ధినీ, అమ్మ కాలలో 176 శాతం వృద్ధిని సాధించింది. తెలంగాణ రాకపూర్వం 2013–14 లో రూ.11,928 కోట్ల టర్నోవర్ సాధించిన సింగరేణి, గత తొమ్మిదేళ్లలో ప్రతి ఏటా వృద్ధి చెందుతూ 2022–23లో రూ.33,065 కోట్ల రూపాయల టర్నోవర్ కు ఎదిగింది. అలాగే నాడు రూ.419 కోట్ల లాభాలను సాధించిన సంస్థ నేడు రూ.2222 కోట్ల రూపాయల లాభాల ను ఆర్జించగలిగింది.త్వరలో దీపావళి బోనస్ కూడాఇదిలా ఉంటే దీపావళి బోనస్ గా పేర్కొనే (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ బోనస్ ను) కూడా ఆ పండుగకు ముందే చెల్లించనున్నట్లు ఛైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.శ్రీధర్ ప్రకటించారు. ఇది కూడా సుమారు 300 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. సగటున ఒక్కో కార్మికుడికి గత ఏడాది చెల్లించిన 76,500 కన్నా ఇంకా ఎక్కువ పొందే అవకాశాలు ఉన్నాయి.ఇటీవలనే చెల్లించిన 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ 1450 కోట్ల రూపాయలలో సగటున ఒక్కో కార్మికునికి 3.65 లక్ష రూపాయల వరకు అందాయి.ఈ విధంగా వేజ్ బోర్డు ఎరియర్స్, లాభాల బోనస్ , దీపావళి బోనస్ లు కలిపితే సగటున ప్రతి కార్మికుడి ఖాతాలో దాదాపు 6 లక్షల రూపాయల వరకు జమ అయ్యే అవకాశం ఉంది. ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో తమ కష్టార్జితం చేతికందడం ఇదే ప్రథమం కనుక దీనిని వృథా చేసుకోకుండా భవిష్యత్తు అవసరాలకు దాచుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

**ఈ ఏడాది లక్ష్యాలు సాధిస్తే రూ3500 కోట్ల లాభాలు**

బాగా పనిచేసిన కారణం గానే అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని, కనుకనే సింగరేణి చరిత్రలో అత్యధిక శాతం లాభాల వాటాను కార్మికులు అందుకోగలిగారని సంస్థ ఛైర్మెన్ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణాను సాధించగలిగితే సింగరేణి సంస్థ గత ఏడాది కన్నా మిన్నగా 3500 కోట్ల లాభాలను సాధించే అవకాశం ఉందని, ఫలితంగా మరింత సంక్షేమం తో పాటు. ఇప్పటికన్నా ఎక్కువ లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కనుక ప్రతి కార్మికుడు తన పనిగంటలను, యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పాదకత, ఉత్పత్తి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మె విరమణ

### సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ సారథి

**మహబూబాబాద్, అక్టోబర్ :5 (మనం న్యూస్):** గత 24 రోజులుగా అంగన్వాడీలు సమ్మె నిర్వహించడం జరిగిందని సిఐటియు కుంట ఉపేందర్ జిల్లా అధ్యక్షులు లు తెలిపారు. గురువారం అంగన్వాడి సమ్మె ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ. అంగన్వాడీలు వాళ్ళు డిమాండ్లతోటి నిర్వహిస్తుండగా నిన్న రాష్ట్ర ప్రభుత్వం సి ఐ టీ యు సిఐటియుసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి తన్నీరు పన్నీరు హరీష్ రావు శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర నాయకత్వం సుంకరి వీరయ్య చాడ వెంకటరెడ్డి అంగన్వాడి రాష్ట్ర నాయకత్వం తో కలిసి చర్చలు చేయడం జరిగిందని తెలిపారు. దాని ఫలితంగా పి ఆర్ సి మరియు ఐ ఆర్ ఐదు శాతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కి రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ చర్చలు విజయవంతం కావడంతో సమ్మె విరమించడం జరిగిందని అన్నారు. గురువారం రోజు నుండి అంగన్వాడి టీచర్లు ఆయాలు



విధులకు హాజరవుతామని పిడి కి మరియు సిడిపిఓ కు సమ్మె విరమణ పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహా కార్యదర్శి కుమ్మరిగుంట నాగన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేష పెల్లి నవీను పెరుగు కుమారు నర శ్రావణ్ వెలుగు శ్రావణ్ అంగన్వాడీ జిల్లా కార్యదర్శిలు దార స్నేహ బిందు ఎల్లారీశ్వరి సరోజ ఆండాలు శివకుమారి సౌమ్య వెంకట నరసమ్మ లలిత మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్త స్వామినాథ్ ఆశయాలను కొనసాగించాలి

### –రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్

**కురవి, అక్టోబర్ 05 (మనం న్యూస్) :** వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథ్ ఆశయాలను కొనసాగించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల



వేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 1965 లో దేశంలో విపరీత కరువు ఏర్పడిన సమయంలో స్వామినాథన్ దేశ ప్రజల ఆకలి తీర్చడం కోసం గోధుమ ,జొన్న, వరి,ధాన్యాలను కనుగొన్న మహానుభావుడని, అందుకే ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా చట్టాలు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్సూర్, సిఐటియు నాయకులు పోతిగంటి మల్లయ్య, గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్ నాయక్, చల గొల్ల మల్లయ్య, కొండ బత్తుల వెంకన్న, బొజ్జ శీను ,బానోతు రాజు నాయక్, పాశం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అభినందించిన రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై

**కేసముద్రం, అక్టోబర్ 5( మనం న్యూస్):** జాతీయస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ పోటీలలో రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేత అభినందనలు అవార్డు పొందిన మహబూబాబాద్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ చెందిన యెడ్ల నాని, నక్కా భవానీలను గవర్నర్ తమిళ సై సౌందర్‌రాజన్ అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.



గురువారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షురాలు, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై అధ్యక్షతన రాజ్ భవన్ లో జరిగింది. ఈ సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర లోని 33 జిల్లాల చైర్మన్ లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క భవానీ, ఎడ్ల నాని లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర మోహన్ ఐఏఎస్ , ఐ ఆర్ సి ఎస్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా ఐఏఎస్ ( రిటైర్డ్),భవానీ శంకర్ ఐఏఎస్ , మదన్ మోహన్ రాష్ట్ర కార్యదర్శి, కోటి రెడ్డి ఏవో,మహబూబాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.వరప్రసాద్, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు రావుల రవిచందర్ రెడ్డి, పాల్గొన్నారు

# ఆట వస్తువులు,బతుకమ్మ చీరల పంపిణీ..

### –ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లా రెడ్డి..

**దంతాలపల్లి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** మండలంలోని రామానుజపురం గ్రామంలో ఎంపీపీ ఓలాద్రి ఉమా మల్లారెడ్డి, గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను, యువతకు క్రికెట్,వాలీబాల్,



షటిల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంతోషంగా పండుగను జరుపుకోవాలని కానుకగా చీరలను పంపిణీ చేస్తున్నదని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు తోబుట్టువుగా కేసీఆర్ చీరలను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు.అందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, గ్రామ సర్పంచి ధర్మారపు నాగయ్య, మల్లం లింగన్న, బొడ్డు రవి, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట్లలో బతుకమ్మ చీరల పంపిణి

### –సర్పంచ్ అల్లం కృష్ణ

**దంతాలపల్లి, అక్టోబర్05 (మనం న్యూస్):** మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ అల్లం కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పండగా బతుకమ్మ సందర్భంగా తెలంగాణ అడా బిడ్డలకు ప్రతి ఒక్కరికి చీరలను ముఖ్యమంత్రి మన కెసిఆర్ చీరలను అందిస్తున్నారని అన్నారు. అన్ని ప్రాంతాల్లో పువ్వులతో దేవుళ్లను పూజిస్తే, తెలంగాణలో పువ్వులనే పూజించే గొప్ప పండగా, సంస్కృతి సంప్రదాయల పండగా బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బారస నాయకులు తండా రాములు,వెంకన్న, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# పది మంది యువకులకు కానిస్టేబుల్ ఉద్యోగాలు

**కురవి, అక్టోబర్ 05 (మనం న్యూస్):** ది సోల్జర్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పది మంది యువకులకు ఏ అర్ , టి ఎస్ ఎస్ పి విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించినట్లు ది సోల్జర్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ కోచ్ కర్ణం సింధూవర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధించిన వారిలో ఏఆర్ కానిస్టేబుల్ గా నిఖిల్ వర్మ, అఖిల్,ఈశ్వర్ ,హను మంతు, వేణు లు , టి ఎస్ ఎస్ పి విభాగం లో నాగ రాజు ,సందీప్ ,పవన్,రమేష్ ,గణేష్ లు బుధవారం విడుదలైన ఫలితాల్లో సెలెక్ట్







అయినట్లు ఆయన పేర్కొన్నారు. పోలీస్ సెలక్షన్స్ లో నిఖిల్ వర్మ 16 00 మీటర్ల రన్నింగ్ రేస్ లో రాష్ట్ర స్థాయిలో 90 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థాయిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. కానిస్టేబుల్ సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన యువకులను ది సోల్జర్స్ డిఫెన్స్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కురవి గ్రామానికి చెందిన ఎస్ ఐ గజ్జెల నరేష్, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, వార్డు సభ్యులు నూతక్కి నరసింహారావు, ఉప సర్పంచ్ సంగెం భరత్, పీడీ వెంకటయ్య గ్రామస్తులు అభినందించారు.

# దరఖాస్తుల స్వీకరణ

**మరిపెడ, అక్టోబర్ 05(మనం న్యూస్):** దాశరధి ఉత్పత్తిదారుల కంపెనీలో సీఈవోగా(1) ఉద్యోగానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏపీఎం రాములు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉద్యోగానికి కావలసిన అర్హతలు చిన్న గూడూరు, మరిపెడ, డోర్నకల్, మండలాల పరిధిలోని యువతీ యువకులై ఉండాలన్నారు. బి ఎస్ సి అగ్రికల్చర్ డిగ్రీ, డిప్లమా ,ఆ పైన చదివినవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు, టూ వీలర్ ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం, బిజినెస్ స్కిల్, వ్యవసాయ అనుభవం, కలిగి ఉండాలన్నారు, ఈనెల తొమ్మిదో తారీఖు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోగా ప్రగతి మండల సమైక్య డోర్నకల్ నియోజకవర్గంలో దరఖాస్తు చేయాలని వారు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు ప్రజానాట్యమండలి సంఘీభావం

**కురవి, అక్టోబర్ 05 (మనం న్యూస్):** రాష్ట్రంలో అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సకల సమస్యలకు ఏకైక పరిష్కార మార్గం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు అన్నారు. మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె గురువారం కు ఎనిమిది రోజుకు చేరుకోగా నాట్యమండలి సంఘం తరుపున కార్మికుల సమ్మెకు ప్రజా నాట్యమండలి తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు . ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ప్రతికటిస్తే ఎలాంటి సమస్యలనైన పాలక వర్గాల మెడలోంచి సాధించుకున్న చరిత్ర కార్మికులదని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 20 నెలల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం ఇస్తున్న కోడి గుడ్డు రూ .5 రూపాయల నుండి రూ .7 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు మరణిస్తే ప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలనీ, పి ఎఫ్, ఈఎస్ఐ లు వర్తింపజేయాలని, పూర్తి సబ్సిడీతో వంట గ్యాస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య,పగిళ్లపల్లి లక్ష్మి,వెల్లుట్ల సువర్ణ ,బాధ గోపమ్మ ,రాధిక ,దైద సుమలత, కమల ,విజయ, కళ్యాణి ,రమణ ,సరస్వతి, జ్యోతి, వనజ,జయ రమణ ,తార ,సోనీ వంగ రమణ, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా ప్రాంగణాలు దేశానికే ఆదర్శం..

... ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**అశ్వాపురం, అక్టోబర్ 05 (మనం న్యూస్):** క్రీడా ప్రాంగణాలు దేశానికే ఆదర్శమని, గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహమిస్తూ ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యమని, తెలంగాణ నుంచి అత్యధిక క్రీడాకారులు ఒలంపిక్ క్రీడలలో ఆడేలా తీర్చిదిద్దడమే ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లోని రైతు వేదిక నందు క్రీడా ప్రాంగణాలకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిన కెసిఆర్ క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు. అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా క్రీడా ప్రాంగణాలను తెలంగాణలో 25 వేల గ్రామాలలో ఏర్పాటుచేసి కెసిఆర్ స్పోరట్స్ కిట్లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. క్రీడలతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడమే కాకుండా ప్రతి వ్యక్తి రాష్ట్రంలో ఆరోగ్యవంతంగా జీవించాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు. యువత అభివృద్ధి పథకాలలో కేసీఆర్ స్పోరట్స్ కిట్లు పంపిణీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు మోడల్ గా నిలవడం ఖాయమని అన్నారు భారీ నగదు ప్రోత్సాహాలు సీఎం కాప్ నిర్వహణ వంటి క్రీడాభివృద్ధి చర్యలు వినూత్న పథకాల అమలుతో దేశంలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో ముందుందని వివరించారు..

# పేదరికం జయించి ఉద్యోగం సాధించిన యువకులు..

..రేగా సార్ కి రుణపడి ఉంటాం...
..మాటూరి రాజు ,ప్రశాంత్



**కరకగూడెం అక్టోబర్ 5 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన రజక కుటుంబాలకు చెందిన మాటూరి రాజు ఏఆర్ కానిస్టేబుల్ మాటూరి ప్రశాంత్ సివిల్ కానిస్టేబుల్ గా బుధవారం ప్రకటించిన పోలీస్ ఫలితాలలో ఉద్యోగం సాధించారు. పేదరికం జయించి ఉద్యోగం సాధించడం పట్ల నాయకులు ప్రజలు తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా మనం తెలుగు దినపత్రికతో మాటూరి రాజు ఏఆర్ కానిస్టేబుల్ మాటూరు ప్రశాంత్ పోలీస్ బెటాలియన్, అత్తే సాయి, పోలీస్ బెటాలియన్, మాట్లాడుతూ. పోలీస్ శిక్షణ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు. ముఖ్యంగా రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు శిక్షణ తీసుకున్నామని. వారు ఇచ్చే శిక్షణలో పరీక్షలు ఉత్తీర్ణ సాధించడంలో తమకు ఎంతో ఉపయోగపడిందని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు కాంతారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు.

# ఇల్లందు ఏరియా లో వాహన నిర్వాహణకు టెండర్ ఆహ్వానం

**ఇల్లందు, అక్టోబర్ 05 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి సంస్థ లోని వివిధ విభాగాల నందు టెండర్ వాహన నిర్వహణకు గురువారం సింగరేణి యాజమాన్యం 2 జీప్ వాహనాల కోరకు టెండర్ కోరారు. చివరి తేది అక్టోబర్ నెల 28.10.2023 సా.4.30 వరకు దరఖాస్తులు స్వికరించబడును. అదేవిధంగా టెండర్ దరఖాస్తు ఫీజు రూ. 590/- ను జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగం నందు చెల్లించి దరఖాస్తు ఫారం ను పొందగలరు. కావున టెండర్ దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

– కొత్తగూడెం ఎమ్మెల్యే
వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 5 (మనంప్రతినిధి):** బాలికా విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకొని బాలికలు ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాలికలు సరి అయిన రవాణా సదుపాయాలు లేక పాఠశాలకు తరచూ గైర్హాజరు అవడం , తద్వారా చదువులో వెనుకబడి చివరికి బడి మానివేయడం జరుగుతున్నదని , దీనిని గుర్తించిన ప్రభుత్వం బాలికలకు సైకిళ్ళు అందిస్తే వారు చదువుకు దూరమవ్వకుండా ఉంటారని భావించి బాలికలకు సైకిళ్ళు అందించడం జరిగినదని తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వెనుకబడిన మండలాలు అయిన గుండాల , ఆళ్లపల్లి , కరకగూడెం , పినపాక , చర్ల , దుమ్ముగూడెం , అశ్వారావుపేట , మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలలో 3 కిలోమీటర్ల కన్నా ఎక్కువ దూరం నుండి పాఠశాలకు వస్తున్న విద్యార్థినులను 200 మందిని గుర్తించి వారికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల విలువైన సైకిళ్లను అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు . ఈ సైకిళ్లను ఉపయోగించుకొని బాలికలు చదువుకు దూరం కాకుండా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై మంచి నాణ్యమైన విద్యను గడించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం . వెంకటేశ్వరాచారి , జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ . నాగరాజ శేఖర్ , జిల్లా కమ్యూనిటీ మొబిలిజేషన్ అధికారి ఎస్ . కె . సైదులు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థినులు పాల్గొన్నారు .



## రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఖమ్మం డిగ్రీ కళాశాల అత్యుత్తమమైనది న్యాక్ సాధన

## –అభినందన లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 5(మనం న్యూస్) :** చారిత్రాత్మకమైన ఖమ్మం ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల ఇటీవల న్యాక్ అక్రెడిటేషన్ లో ఏ++ గ్రేడ్ సాధించి, తెలంగాణ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అత్యుత్తమ కళాశాలగా మొదటి స్థానంలో నిలవడం అపూర్వమైన విజయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన దీక్షారంభ్ –2023 ప్రథమ సంవత్సరం విద్యా ర్థుల అవగాహన సదస్సు లో భాగంగా 'న్యాక్ ఏ++ సాధన–అభినందన సభలో పూర్వ విద్యార్థి గా, ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు సందేశాన్నిచ్చారు.ప్రస్తుత విద్యార్థులు అత్యున్నత కళాశాల లో చదువుతున్నామనే భావనతో సగర్వంగా చెబుతూ బాగా చదువుకొని,జ్ఞాన తెలంగాణ లో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అంకితభావం కలిగిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉండటం తో పాటు విద్యార్థుల భాగస్వామ్యం తో సంయుక్తంగా అంకిత భావంతో నిలవడం వల్ల ఉత్తమమైన న్యాక్ గ్రేడ్ గుర్తింపు పొందడానికి దోహదపడుతుందన్నారు. కళాశాల తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ నా స్థాయి లో గుర్తింపు పొందడం పూర్వ విద్యార్థి గా చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజు ల్లో కళాశాల భవనాలను, ఇతర మౌలిక సదుపాయాల కల్పించేందుకు తన వ్యక్తిగత నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.అభివృద్ధిలో తన వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపాల్ జాకిరుల్లా మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహ కారం, సుడా, ఉన్నతవిద్య, కళాశాల విద్యాకమీషనర్, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు ప్రస్తుత విద్యార్థుల సహాకారం తో ఈ ఘనత సాధించామన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు.తొలుత ఇటీవల కళాశాల లో సుడా నిధులతో నిర్మించిన సి.సి.రోడ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్థలదాత గెంటేల నారాయణ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో నగరమేయర్ పునుకొల్లు నీరజ,సుడా ఛైర్మన్,బి.ఆర్.ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, వివిధ కార్పొరేటర్లు, కళాశాల ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.రమాసత్యవతి , వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.వి.రెడ్డి,జీవన్,కె.యు.ఈసి సభ్యులు డా.సీతారాం, అటానమస్ గవర్నింగ్ బాడీ సభ్యులు రవిమారుత్ వివిధ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు . చివరగా మంత్రి పువ్వాడ , ప్రిన్సిపాల్, అధ్యాపకుల్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు



## ఎస్ఐకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్టిపి

**బోనకల్, అక్టోబర్ 5(మనం న్యూస్) :** బాధ్యతగల ఆఫీసర్ గా సమాజ సేవలో ముందుండె సైనికుడిగా చిరునవ్వుతో ప్రతి సమస్యలను పరిష్కారం చూపే బోనకల్ ఎస్ఐ సాయి కుమార్‌కు వైఎస్ఆర్ టిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తలెఇపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు ఆకాంక్షించారు.